# ధరణి వద్దంటున్న కాంగ్రెస్‌ని తరిమికొట్టాలి...ఎమ్మెల్యే చల్లా

**పరకాల (వాయిస్ టుడే):** ధరణి ని వద్దంటున్న కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు మంగళవారం గీసుగొండ మండలంలోని గీసుగొండ, రాంపూర్, కొనాయిమాకుల గ్రామాలలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన 1477 రైతులకు గాను రూ.1కోటి 95 లక్షల 30వేల 750 విలువైన నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ధరణిని వద్దంటున్న కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు.ఎన్నికల్లో సరైన వాళ్లను గెలిపించుకుంటే మన తలరాతను మనమే మార్చుకోవచ్చని పేర్కొన్నారు. తెలంగాణ ఇప్పుడిప్పుడే అన్ని రంగాల్లో కేసీఆర్ గారి పాలనలో బాగుపడుతుందని అన్నారు. సబ్బండ వర్గాలు ఆర్థికంగా బలోపేతం కావాలంటే అది కేసీఆర్‌తోనే సాధ్యమని అన్నారు. రైతు బాంధవుడు కేసీఆర్ కావాలా? వ్యవసాయం తెలియని కాంగ్రెస్, బీజేపీ కావాలో ఆలోచన చేయాలని ప్రజలకు సూచించారు. ఢిల్లీ పార్టీ కావాలా? ఇంటి పార్టీ కావాలో ఆలోచన చేయాలని కోరారు.కేసీఆర్ ఏనాడూ మాట తప్పలేదు. అనునిత్యం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తున్నారు. వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇచ్చే పథకం దేశంలోనే చరిత్ర సృష్టిందని అన్నారు. కులమతాలతో రాజకీయం చేసేవారిని నిలదీయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలకు పిలుపునిచ్చారు.అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఎకరాకు పదివేలు అందిస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి నేడు కేసీఆర్ గారు ఒక్క గీసుగొండ మండలంలోనే 10975 మంది రైతులకు గాను రూ.11కోట్ల 12 లక్షల 10 వేల 5 వందలు మంజూరు

కావడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడ ఏ ప్రభుత్వం పంట నష్టపరిహారం అందివ్వలేదు ఒక్క కేసీఆర్ తప్ప.ధరణిని బంగాళాఖాతంలో పడేద్దామని, వ్యవసాయానికి 3గంటల కరెంట్ చాలని, మోటార్లకు మీటర్లు పెట్టాలని కాంగ్రెసోళ్లు,బిజేపోల్లు సోయి లేకుండా మాట్లాడుతున్నారని. ఎన్నికల్లో సరైన వాళ్లను గెలిపించుకుంటే మన తలరాత మనం మార్చుకోవచ్చని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. దేశానికే ఆదర్శంగా మన తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిదన్నారు.బి.ఆర్.ఎస్. ప్రభుత్వంపై, కేసీఆర్ పై తెలంగాణ ప్రజల్లో అపారమైన నమ్మకముందని అన్నారు. పార్టీలకు అతీతంగా పరిపాలన, అభివృద్ధి, సంక్షేమ పథకాలు, బి.ఆర్.ఎస్. ప్రభుత్వానికి ఆదరణ చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు దుస్ప్రచారాలు చేస్తున్నాయని వారికి ప్రజల చేతుల్లో గుణపాఠం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్, చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతులు, బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# స్కైపై ఓవర్ పనుల్లో వేగం పెంచండి

**ఎల్బీనగర్ (వాయిస్ టుడే):** ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని సాగర్ రింగ్ రోడ్డు వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ పనులను ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి లింగోజిగూడా డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ చౌరస్తాని ఫ్రీ సిగ్నల్ చౌరస్తాగా మార్చడం జరిగిందన్నారు. ఎస్.ఆర్.డి.పీ. పనుల్లో భాగంగా దాదాపు 658 కోట్ల రూపాయల వ్యయంతో పనులు చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు. దాదాపు అన్ని ఫ్లైఓవర్లు,అండర్ పాస్ పనులు పూర్తి కావడం జరిగింది. ఎల్.బి.నగర్ జంక్షన్ వద్ద కుడి,ఎడమ ఫ్లై ఓవర్లు,అండర్ పాసులు,నాగోల్ జంక్షన్ ఫ్లై ఓవర్, కామేనిని జంక్షన్ వద్ద రెండు వైపులా ఫ్లై ఓవర్లు, చింతలకుంట జంక్షన్ వద్ద అండర్ పాస్,బైరమల్ గూడ(ఆలేఖ్య టవర్స్) జంక్షన్ వద్ద రెండు ఫ్లైఓవర్లు నిర్మించడం జరిగింది. ప్రస్తుతం ఆలేఖ్య టవర్స్ వద్ద సెకండ్ లెవెల్ నూతన స్కై ఫ్లైఓవర్ నిర్మాణ పనులు గతంలో ప్రారంభం కావడం జరిగింది. వచ్చే అక్టోబర్ వరకు పూర్తిస్థాయిలో పనులు పూర్తి కావడం జరుగుతుంది అని తెలిపారు. ఇట్టి పనులు పూర్తి అయ్యాక ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు ఉండవని తెలిపారు. కరోన సమయంలో ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకోవడం వల్లే రోడ్డు వెడల్పు పనులు,ఫ్లై ఓవర్ పనులు వేగవంతంగా చేయడం జరిగిందని తెలిపారు. అట్టి పనుల్లో కొన్ని ఆటంకాలు రావడం

జరిగింది. అయిన కూడా మేము భయపడకుండా వారిని ప్రేమతో ఒప్పించి రోడ్డు వెడల్పు పనులు చేయడం జరిగిందని తెలిపారు. అప్పుడు అలాంటి నిర్ణయాలు తీసుకోవడం వల్లే ఇప్పుడు మీరు అభివృద్ధి ఫలాలు అనుభవిస్తున్నారు అని తెలిపారు. ఎల్.బి.నగర్ నియోజకవర్గన్నీ ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యం అని తెలిపారు. తొమ్మిదేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయన్నారు. తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను దేశంలో అమలు చేసేందుకు బీఆర్ఎస్ పనిచేస్తుందన్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉండి,వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీని మరింత బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించి మరోసారి రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వ పాలనను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇట్టి కార్యక్రమంలో రాకేశ్ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను గాలికి వదిలేసి పథకాల పేరుతో మోసాలు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**ఉమ్మడిగా అదిలాబాద్ బ్యూరో:** అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డి సి సి అధ్యక్షుడు సాజిద్ ఖాన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలను గ్యాస్ ధరలు పెంచి పెట్రోల్ డీజిల్ మరియు వంటింట్లో మార్కెట్లో అన్ని విధాలుగా ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ కి ప్రజలే బుద్ధి చెప్తారు అని అన్నారు అనంతరం రాష్ట్ర ప్రభుత్వం బి ఆర్ ఎస్ పార్టీ కేసిఆర్ ప్రజలను పథకాల పేరుతో మోసాలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతుబంధు పేరుతో ఎకరానికి. రూ 5000 ఇస్తూ సరిపెడుతున్న అకాల వర్షాలతో భారీగా నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు దళిత బంధు పథకం కాదు టిఆర్ఎస్ అనుచరుల పథకం ఈ పథకం కేవలం టిఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే దక్కుతుంది ఈ దళిత బంధు పథకం గ్రామానికి ఒకనికో ఇద్దరుకు ఇచ్చి సరిపెడుతున్నారు అలాగే బీసీ బందు పథకం పరిస్థితి అదేవిధంగా ఉంటుంది. ఇలాగే అన్ని పథకాలు పూర్తిగా అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు రాబోయే రోజుల్లో ప్రజలు మంచి గుణపాఠం చెప్పే సమయం దగ్గర్లోనే పడ్డది అని అన్నారు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రావడం ఖాయం అని అన్నారు.

## సంక్షేమాన్ని చూసి గులాబీ గూటికి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

సుల్తానాబాద్ ఆగస్టు29(వాయిస్ టుడే) తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై గులాబీ గూటిలో చేరుతున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. ఇవాళ పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సుల్తానాబాద్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అరేపల్లి మధు (ప్రవీణ్ కుమార్) గులాబీ గూటిలో చేరగా, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కండువా కప్పి భారత రాష్ట్ర సమితిలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని కాంక్షిస్తున్న వారంతా బీఆర్ఎస్‌లో చేరేందుకు మొగ్గు చూపుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తిప్పారపు దయాకర్, ఆరేపల్లి ఎల్లారావు, కల్వల రాజేష్‌లు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్స్ సత్ప్రవర్తనతో మెలగాలి

### నేర ప్రవర్తన మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవు అని డి.ఎస్.పి.ఉదయ్ రెడ్డి

**ముస్తాబాద్ ఆగస్టు 29 (వాయిస్ టుడే ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల మంగళవారం రోజున పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్‌కు సిరిసిల్ల ఎస్డిపిఓ ఎన్ ఉదయ్ రెడ్డి, పోలీస్ స్టేషన్ లో రౌడీ షీటర్స్ కు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా డి.ఎస్.పి వారు మాట్లాడుతూ వారి జీవన విధానంతో పాటు, ప్రస్తుత వారి కుటుంబం స్థితిగతులను గురించి అడిగి తెలుసుకుని, గతంలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వారు నేర ప్రవృత్తిని వీడి మంచి ప్రవర్తనతో జీవించాలన్నారు. శాంతి భద్రతలకు మరియు ప్రజల స్వేచ్ఛ, హక్కులకు భంగం కలిగిస్తూ వారిపై దాడులకు పాల్పడితే సహించేది లేదని, తీరు మారకపోతే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, షీటర్లపై పిడి యాక్ట్ పెట్టేందుకు సైతం వెనకాడమన్నారు. ప్రతి 6 నెలలకు ఒక్కసారి చెడు ప్రవర్తన కలిగిన వారిని బైన్డోవర్ చేయడం వలన వారిపై పోలీస్ నిఘా ఉంటుంది కాబట్టి వారి కదలికలు మరియు ప్రవర్తన గురించిన విషయాలు తెలుసుకొవడం జరుగుతుంది. అన్నారు బైండొవర్ కాలంలో ఏదైనా నేరం కు పాల్పడినట్లు అయితే జరిమానా తో పాటు జైలు శిక్ష కూడా పడడం జరుగుతుంది. అన్నారు ప్రతి ఒక్కరు సత్పవర్తనతో మెలగాలి, చట్టవిరుద్ధంగా పని చేసే వారి పట్ల చాలా కఠినంగా వ్యవహరిస్తామని, సమాజానికి హాని కలిగించే విధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ఇట్టి కౌన్సిల్లో సిరిసిల్ల రూరల్ సీఐ సదన్ కుమార్ సార్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## తొగర్రాయి మెడికల్ క్యాంపు

**పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ ఆగస్టు29(వాయిస్ టుడే):** తొగర్రాయి గ్రామంలో మెడికల్ క్యాంపు గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్: సృజన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం తొగర్రాయి గ్రామ పంచాయతీ కార్యాలయంలో వైద్య శిబిరంను గ్రామ సర్పంచ్ కరక తిరుమల – శంకర్ రెడ్డి ప్రారంభించి మందులు పంపిణీ చేపట్టారు. శిబిరంలో 114.మందికి బిపి షుగర్, మలేరియా మొదలుగురక్త పరీక్షలు నిర్వాయించి అవసరం అయినా వారికీ మందులు పంపిణి చేశారు. ఈ క్యాంపులో వైద్య బృందం పరహా మక్ నూన్ సింధూజ గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి, వెంకట రెడ్డి, విజయలక్ష్మి, ఎం ఎల్ హెచ్ పి రవళి, ఏఎన్ఎం పద్మ ఆశాలు స్వప్న, భూలక్ష్మి, సంధ్య పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బిజెపిల వల్లే దేశం, రాష్ట్రం అధోగతి

**అధికార యావే తప్ప... ప్రజలు, వారి అభివృద్ధి, సంక్షేమాలను ఏనాడూ పట్టించుకోలేదు**

**కెసిఆర్ సీఎం అయ్యాకే తెలంగాణ సస్యశ్యామలం**

**ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం**

**ఆయిల్ పామ్ సాగులో దేశంలోనే రెండో స్థానంలో తెలంగాణ రాష్ట్రం**

**దేశంలోనే అతి పెద్ద పామాయిల్ ప్రాజెక్టు తొర్రూరులో**

**300 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు**

**మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.**

**వాయిస్ టుడే వరంగల్ జిల్లా బ్యూరో:** 82 ఎకరాల్లో రూ.175 కోట్లతో గోపాలగిరిలో ఏర్పాటు చేయనున్న పామాయిల్ ప్రాజెక్టుకు శంకుస్థాపన, కార్యాలయానికి ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటవి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. అలాగే పోలేపల్లిలో 33/11 కెవి సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి. కాంగ్రెస్ బిజెపిల వల్లే దేశం, రాష్ట్రం అధోగతి పాలయ్యాయి. ఆ రెండు పార్టీలకు అధికార యావే తప్ప... ప్రజలు, వారి అభివృద్ధి, సంక్షేమాలను ఏనాడూ పట్టించుకోలేదు. సిఆర్ సీఎం అయ్యాకే తెలంగాణ సస్యశ్యామలం అయింది. కాలువలు తవ్వి వదిలేశారు. ప్రాజెక్టులు పూర్తి చేసి, సీఎం తెలంగాణలోని ప్రతి ఎకరాకు సాగునీరు, మంచినీరు అందిస్తున్నారు. రైతాంగానికి ఎదురు పెట్టుబడులు ఇస్తున్నారు. రైతు చనిపోతే వారం పది రోజుల్లోనే రైతు బీమా అందచేస్తున్నారు. ఇంతగా చేసిన సీఎం, ప్రభుత్వం గతంలో లేదు. భవిష్యత్తులో రాదు అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటవి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం గోపాల గిరిలో పామాయిల్

కర్మాగారానికి శంకుస్థాపన, కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు. అలాగే పోలేపల్లిలో 33/11 కెవి సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం గోపాలగిరి పామాయిల్ ప్రాజెక్టు స్థలంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఆయిల్ పామ్ సాగులో దేశంలో రెండో స్థానంలో ఉంది. రాష్ట్రం ఏర్పడే నాటికీ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు కేవలం 33,681 ఎకరాల్లో మాత్రమే సాగు అయ్యింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాక తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రతిష్టాత్మకంగా చేపట్టి 1.54 లక్షల ఎకరాలకు ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెరిగింది. 2022-23 సంవత్సరములోనే రికార్డు స్థాయిలో 22,246 మంది రైతులు 82,372 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేశారు. తెలంగాణా రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుకు ఈ సంవత్సరమునకు (2023-24) 2,30,000 ఎకరాల లక్ష్యం కేటాయించారు. ఇప్పటివరకు 43 వేల ఎకరాలలో మంజూరు ఇవ్వడం జరిగింది మరియు 28 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ మొక్కలు నాటడం జరిగింది. మహబూబాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు 6,435 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయడం జరిగింది. మహబూబాబాద్ జిల్లాలో రాబోయే పది నుండి పదిహేను సంవత్సరాలలో 69,000 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేయడానికి అవకాశం ఉన్నది. రెండు సంవత్సరాల క్రితం హరిపిరాల గ్రామం, తొర్రూరు మండలంలో ఆయిల్ పామ్ నర్సరీ 45 ఎకరాలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పంట ద్వారా ప్రతి సంవత్సరం ఎకరానికి ఖర్చులు పోను లక్ష నుండి లక్షన్నర రూపాయల దాకా నికర ఆదాయం వస్తుంది. ఈ పంటను పూర్తిగా ప్రభుత్వ రంగ సంస్థ అయినటువంటి ఆయిల్ ఫెడ్ సంస్థ కొనుగోలు చేసి రైతుల బ్యాంకు ఖాతాలలో డబ్బు జమ చేయడం జరుగుతుంది. ఆయిల్ పామ్ పంట ఒకసారి వేసుకుంటే 4వ సంవత్సరం నుండి 25 సంవత్సరాల వరకు రైతుకు స్థిరమైన ఆదాయాన్నిస్తుంది. ఈ పంటకు తక్కువ పెట్టుబడి, దీర్ఘకాలికంగా గరిష్టంగా 25 నుంచి 30 సంవత్సరాలు పంట కాపునిస్తుంది. ఈ పంటకు నెల నెల ప్రభుత్వమే మద్దతు ధర ప్రకటించి, ఆయిల్ ఫెడ్ సంస్థ రైతుల నుండి డైరెక్ట్ గా పంటను కొనుగోలు చేస్తుంది. అని మంత్రి ఎర్రబెల్లి వివరించారు.

**దేశంలోనే అతి పెద్ద పామాయిల్ ప్రాజెక్టు తొర్రూరులో...:** దేశంలోనే అతి పెద్ద పామాయిల్ ప్రాజెక్టును గోపాలగిరిలో 82 ఎకరాల్లో రూ.175 కోట్లతో ఏర్పాటు చేస్తున్నాం. ఇందులో 300 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ ఆయిల్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో 30 టన్నుల నుండి 60 టన్నుల సామర్థ్యంతో పామాయిల్ ఫ్యాక్టరీ పని చేస్తుంది. గంటకు 60 టన్నుల ఆయిల్ ఫామ్ గెలలను మిల్లింగ్ చేసే సామర్థ్యం గల ఈ ఫ్యాక్టరీ దేశంలోనే అతిపెద్దది. ఈ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ వల్ల పామాయిల్ సాగు విస్తీర్ణం పెరగడమే కాక ఫ్యాక్టరీ రైతులకు అందుబాటులో ఉంటుందని మంత్రి వివరించారు.

### కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

సంస్కృతిక సారధి కళాకారులకు పిఆర్సి వర్తింప చేయడంతో అందుకు సంతోషంగా కృతజ్ఞతగా మంత్రి దయాకర్ రావు ఆధ్వర్యంలో సంబంధిత కళాకారులు ఇదే వేదికపై సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పసునూరి దయాకర్, మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ శశాంక, ఎండి సురేందర్, సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, పలువురు రైతులు పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

**నేను ఎమ్మెల్యేగా గెలవడం కాదు మిమ్మల్ని అభివృద్ధిలో గెలిపిస్తే నాకు ఆత్మసంతృప్తి.**

**293మందికి నేడు బీసీ బంధు అందిస్తున్నాం**

**ముఖ్యమంత్రి ఆశీస్సులతో మరోమారు గెలుపు డంఖా మోగిస్తం: ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

# విద్య, వైద్యం, ఉపాది భద్రత నా టాగ్ లైన్

**వాయిస్ టుడే వరంగల్ జిల్లా బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర సర్కారు ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా కులవృత్తులపై ఆధారపడిన వారిని ఆదుకునే దృఢ సం కల్పంతో బిసి బంధు ద్వారా లక్ష రూపాయల ఆర్థికసా యం అందిస్తున్న సందర్భంగా వరంగల్ తూర్పు నియో జకవర్గంలో బిసి కులవృత్తుల లబ్ధిదారులకు రాజశ్రీ గార్డెన్స్‌లో లక్ష రూపాయల ఆర్థికసాయం చెక్కుల పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై చెక్కుల పంపిణీ చేశారు. తదనంతరం కళ్యాణాలక్ష్మి, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లా డుతూ... ఒక వ్యవస్థలో ఒక అంశాన్ని ముందుకు తీసుకొని పోవడానికి ఒక కఠోర శ్రమ ఉంటది అందుకే మన ముఖ్యమంత్రి కేసీఆర్ మనం బాగుండాలని తెలం గాణ బిడ్డలు గొప్పగా బతకాలని గొప్ప ఆలోచన చేసి అన్ని విధాలుగా అన్ని వర్గాలను ఆదుకుంటున్నారు అందరికి రెస్ట్ ఉంటది పొలిటీషియన్స్‌కి రెస్ట్ ఉండదు. ప్రజలను ఎట్లా మంచిగా బతకాలి, ఎట్లా ప్రజలు ఎదగడానికి వారికి తోడ్పాటు అందించాలనే దృఢ సంకల్పంతో నాయకులుగా మేము పని చేస్తున్నాం. స్వాతంత్ర్య వచ్చి 77 ఏండ్లు అయ్యింది నాటి నుండి నేటి వరకు వరంగల్ తూర్పు అభివృద్ధికి నోచుకోలేదు. కేసీఆర్ తెలంగాణ కోసం కొట్లాడితే సబ్బండ వర్గాలు మద్దతు తెలిపి ఆమరణ నిరాహారదీక్ష చేసి చావు నోట్లోకి వెళ్లి తెలంగాణ సాదించుకున్నాం. చెప్పులు కొట్టుకునే వారి నుండి పెద్ద పెద్ద ఉద్యోగుల వరకు తెలంగాణ కోసం మద్దతు పలికి తెలంగాణ సాదించుకున్నాం. తెలంగాణ రాకముందు ఉన్న నాయకులు ఆంధ్ర

పెత్తందారుల కింద బానిసలుగా ఉండి తెలంగాణ అభివృద్ధికి అడ్డు పడ్డారు కానీ నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుంది. 24గంటల కరెంట్,నీళ్లు,రైతు బంధు, రైతు బీమా,ఎరువుల సబ్సిడీ,ఫ్రీ కరెంట్,గిట్టు బాటు ధర,రుణ మాఫీ ఇలా చెప్పుకుంటే ప్రతి ఇంట్లో సంక్షేమం ప్రతి మోమున సంతోషాన్ని చూస్తున్నాం. గత పాలకులు తెలంగాణకు ఎం చెయ్యలే ఇక్కడున్న తూర్పు నియోజకవర్గాన్ని పాలించిన వాళ్ళు అభివృద్ధిని కుంటు పడేసారు. తెలంగాణ రాకముందు చెప్పులు లైన్ లో పెట్టి ఎరువులు తీసుకొని పోయేది. తెలంగాణ పచ్చగా ఉంది అంటే కేసీఆర్ వల్లనే. వరంగల్ తూర్పు తెలంగాణ రాకముందు దుర్భర పరిస్థితి ఉండే కానీ నేడు ఎలా ఉంది అనేది కళ్ళముందు కనపడుతుంది. ఎండాకాలం వస్తే నీళ్లకోసం ధర్నా,పట్టాల కోసం ధర్నా చేసేది నేడు ఆ ధర్నాలు రాస్తారోకోలు బంద్ అయ్యినయ్ ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వన అందరూ సల్లగా బతుకుతున్నారు. పేద బిడ్డకు నాకు రెండు సార్లు పట్టణ అధ్యక్షులు,కార్పొరేటర్, మేయర్ ఎమ్మెల్యేగా అవకాశం కల్పించి మరోసారి నేడు ఎమ్మెల్యే అభ్యర్థికి ముఖ్యమంత్రి ఆశిరబడించారు. రెండు సంవత్సరాలు కరోనాల పోయింది. నేడు నాయకులమని చెప్పుకునే కొందరు కరోనా టైం లో ఒక్కడు మొఖాలు చూపించలే ఒకరు కోళ్ల ఫారాల్లో ఉంటే మరొకరు ఫామ్ హౌస్ లో పన్నారు. నేను ప్రజల్లో ఉండి 25వేల మందికి రేషన్ కిట్టు. అర్ధరాత్రి అపరాత్రి హాస్పిటల్లో బెడ్,రేమిడిసివర్ అందించాం. ఇంట్లో వాళ్ళు ఎమ్మెల్యే కావాలని ఆశ పడితే కావలనుకొని వారు కొందరు కానీ అట్లా అనుకుంటే ఎమ్మెల్యే అయిపోతారా. ఇంట్లో కొడుకుగా,బిడ్డగా,తమ్ముడిగా ఉంటేనే నాయకుడు అవుతాడు. మావోడు మా బిడ్డ అని నన్నపునేని నరేందర్ కు ఈ ప్రాంత ప్రజలు మరక పెట్టిర్రు. తూర్పు నియోజకవర్గం ఒక్క రోజులో అభివృద్ధి కాదు మనసు పెట్టి పని చేసి నేడు అభివృద్ధి దిశగా సాగుతున్నాం. గతంలో అజంజాయి మిల్స్ గతపాలకులు అమ్ముకున్నారు,తోళ్ల పరిశ్రమ పోతుంటే చోద్యం చూసారు మన ఉపాది పోగొట్టారు ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద మనసుతో సంగంలో మెగా టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేసి మూడు కంపెనీలు ఏర్పాటు చేశారు మనకు ఉపాది కల్పన చేస్తున్నారు. మేము చేసిన అభివృద్ధి ప్రజలకు బస్సులు పెట్టి తిప్పి చూపిస్తాం. నియోజకవర్గంలో 7 గురుకులాలు ఏర్పాటు చేసాము ఒక్కో విద్యార్థికి లక్ష 20వేల రూపాయలు వెచ్చించి నాణ్యమైన విద్య అందిస్తున్నాం. మేము అన్ని విధాలుగా బాగుపడాలి అంటే కలెక్టరేట్ వరంగల్ తూర్పులో కావాలి అని ముఖ్యమంత్రి ని కోరి కలెక్టరేట్ తీసుకొని వచ్చాం. కలెక్టరేట్ తీసుకొని రాగానే దాని చుట్టూ 30వేలు ఉన్న గజం స్థలం నేడు లక్ష పైన ఉంది అంటే అది ముఖ్యమంత్రి వల్ల మేము చేసిన అభివృద్ధి వల్ల. పేదల మధ్య కలెక్టరేట్ ఏర్పాటు చేసాము ఆ పేదల ఆస్తి విలువ నేడు పెంచాం. మనకు మంచి వైద్యం అందించాలని 24 అంతస్తుల మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ 1250 కోట్లు నిర్మిస్తున్నాం. పేదలకు అందుబాటులో ఉండాలని బస్తి దవాఖానాలు ఏర్పాటు చేసాము. నాలా పేద కుటుంబంలో ఉన్నవాళ్లు ఎదుర్కొనే ఇబ్బందులు ఎవరు ఎదురోకోకూడదు అని పని చేస్తున్న 100కోట్లతో కూరగాయల,పండ్ల మార్కెట్ నిర్మిస్తున్నాం అందులో వెయ్యి మందికి ఉపాధి కల్పించాం. గతపాలకులు పోలీస్ స్టేషన్ ల పంచాయతీ తప్ప ఇంకేం చేయలే. మన ప్రాంతాన్ని మనం అభివృద్ధి కోసం మన విలువైన ఓటును ఉపయోగించుకోవాలి. పోచంమైదాన్ 1965లో రోడ్లు పోస్తే ఇప్పటి వరకు ఎవ్వరు పట్టించుకోలే కానీ 2018 కేసీఆర్ గారి నాయకత్వన నేను ఎమ్మెల్యే అయ్యాక ఆ రోడ్లను గొప్పగా మార్చాము. గల్లీ గల్లిన రోడ్లు పోశాము గేటు ఇవతలి ప్రాంతాన్ని ఎవరు పట్టించుకోలే. 27కోట్లతో గేటు ఇవతల రోడ్లు అన్ని బాగు చేస్తున్నాం వచ్చే ఏడాది కంపెనీలు తెచ్చి ఉపాది కల్పిస్తా. నేను మాట అంటే మాటే తలా తాకట్టు పెట్టి అయిన కంపెనీలు తెస్తాం. విలేఖరులకు స్వంతింటి కల నిజం చేయబోతున్నాం 40లక్షల విలువైన ఇండ్లు అందిస్